## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల శుక్రవారం 6 సెప్టెంబర్ 2024 పేజీలు : 5 వెల : 2.00


## విద్యుత్ మీటర్ బిగించుకోనివారికి
## రేవంత్ ప్రభుత్వం తీపి కబురు




**మన వార్త** తెలంగాణలో కొత్తగా ఇళ్లు నిర్మించుకుని విద్యుత్ మీటర్ బిగించుకోనివారికి ప్రభుత్వం తీపి కబురు అందించింది. కొత్త మీటరు కావాలంటే రూ. 825కే మీటర్లు ఏర్పాటు చేయనుంది. సెప్టెంబర్ 15 వరకు సిబ్బంది గ్రామాల్లో తిరిగి మీటర్లు లేని పేదలను గుర్తిస్తారు. సాధారణంగా మీటర్ల కోసం మీ-సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలి. కానీ ప్రస్తుతం సిబ్బందికి డబ్బులిస్తే నేరుగా రశీదు తీసుకునే వెసులుబాటు ఉంది. వారు గృహజ్యోతి కోసం ఈ నెల 17న మొదలయ్యే ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

## జైనూరు పట్టణంలో ఉద్రిక్తత
## బాధితురాలికి మంత్రి సీతక్క పరామర్శ



**మన వార్త** ఓ మహిళపై గత ఆదివారం ఆటోడ్రైవర్ అత్యాచారయత్నం చేయడంతో పాటు హత్యకు ప్రయత్నించిన ఘటన మంగళవారం వెలుగులోకి రావడం, బాధిత వర్గం పెద్దయెత్తున ఆందోళనకు దిగడంతో కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా జైనూరు పట్టణంలో ఉద్రిక్తత నెలకొంది. నిరసనకారులు బుధవారం ఉదయం నిందితుడి ఇళ్లు, ఆటోను తగలబెట్టడంతో మొదలైన విధ్వంసం సాయంత్రం వరకూ కొనసాగింది. పట్టణంలో బంద్‌కు పిలుపునిచ్చిన బాధిత వర్గం మరో వర్గాన్ని లక్ష్యంగా చేసుకుని దాడులకు దిగింది. వారికి చెందిన రెండు ప్రార్థనా మందిరాల్లో ఫర్నిచర్ కొందరు ధ్వంసం చేశారు. నాయకులపై దాడి చేయడమే కాకుండా వారి ఇళ్లపై రాళ్ల వర్షం కురిపించారు. ఇళ్లల్లోకి చొరబడి సామాగ్రి పగులగొట్టారు. కార్లు, మాక్సీ క్యాబ్‌లు, బైక్‌లను ధ్వంసం చేసి నిప్పుపెట్టారు. 100కు పైగా దుకాణాలను తగులబెట్టారు. నిందితుడికి చెందిన వర్గం జైనూరు వదిలి మైదాన ప్రాంతానికి తరలి పోవాలని డిమాండ్ చేశారు. వేలాది మంది బాధిత వర్గం వారు పట్టణంలోకి చేరుకుని ఒక్కసారిగా విధ్వంసానికి పాల్పడడం, ఇంకోవైపు మరోవర్గం కూడా కొన్నిచోట్ల దాడులకు దిగడంతో వారిని నిలువరించడం పోలీసులకు కష్టసాధ్యంగా మారింది. కాగా జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు నేతృత్వంలో బాధిత వర్గాన్ని శాంతింప జేసేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఇరువర్గాల వారు సంయమనం పాటించాలని కలెక్టర్ వెంకటేశ్ దోత్రే ఒక ప్రకటనలో కోరారు. బాధితురాలికి మంత్రి సీతక్క పరామర్శ...గాంధీ ఆస్పత్రి: సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న జైనూరు బాధితురాలిని మంత్రి సీతక్క పరామర్శించారు. మరింత మెరుగైన వైద్యం అందించాలని ఆస్పత్రి అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. స్థానిక యువత సంయమనం పాటించాలని కోరారు. కాగా కాలేయ వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందుతున్న ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలం షాపెల్లి గ్రామానికి చెందిన ముద్రబోయిన రఘును కూడా మంత్రి పరామర్శించారు.

## మేకల కాపరి పై ఎలుగుబంటి దాడి




**మన వార్త** హాజీపూర్ మండలం మల్కల్లలోని ర్యాలీ వాగు ప్రాజెక్ట్ వద్ద గుడిపేటకు చెందిన మేకల కాపరి నాగరాజుపై బుధవారం ఎలుగుబంటి దాడి చేసింది. తలకు తీవ్ర గాయాలు కావడంతో అతడిని మంచిర్యాల గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్‌కు తరలించారు. కండీషన్ సీరియస్ గా ఉండడంతో ప్రాథమిక చికిత్స చేసి వరంగల్ ఎంజీఎంకు పంపించారు. ఫారెస్ట్ ఆఫీసర్లు తక్షణ సాయం కింద రూ. 20వేలు అందజేశారు.

## హైడ్రా పేరుతో బెదిరింపులకు పాల్పడితే జైలుకే...




**మన వార్త** హైడ్రాకు ఫిర్యాదు చేస్తామంటూ బెదిరించినా.. అక్రమ వసూళ్లకు పాల్పడినా జైలు జీవితం తప్పదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరించారు. గత కొద్ది రోజులుగా ట్రై కమిషనరేట్ పరిధిలో హైడ్రా విభాగం విస్తృతంగా అక్రమ నిర్మాణాల తొలగింపులు చేపడుతున్న నేపథ్యంలో కొంతమంది సామాజిక కార్యకర్తల ముసుగులో బఫర్ జోన్, ఎఫ్.టి.ఎల్ పరిధిలో లేదా వాటి పరిసరాల్లో నిర్మాణం చేపడుతున్న బిల్డర్లను, ఇళ్ల నిర్మాణదారులను బెదిరిస్తున్నారు. ఇది అక్రమ నిర్మాణమని, బఫర్ జోన్, ఎఫ్.టి.ఎల్ పరిధిలో నిర్మిస్తున్నారని.. హైడ్రాకు ఫిర్యాదు చేస్తామని, కూల్చేవేసేంత వరకు వదిలిపెట్టమని బ్లాక్‌మెయిల్ చేస్తున్నారు. ఎవరైనా రెవెన్యూ ఉద్యోగులమనిగానీ, మున్సిపల్, నీటి పారుదల విభాగాలతో పాటు హైడ్రా విభాగానికి చెందిన అధికారులం అంటూ బెదిరింపులకు పాల్పడితే మొదట స్థానిక పోలీసస్టేషన్‌లోగానీ, పోలీస్ కమిషనర్ లేదా ఎస్పీకి ఫిర్యాదు చేయాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ సూచించారు. కాగా మేడ్చల్ జిల్లా జవహర్‌నగర్ కార్పొరేషన్ పరిధిలో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ పాటు మున్సిపల్, రెవెన్యూ అధికారులు బుధవారం పలు ప్రాంతాలను పరిశీలించారు. అంబేద్కర్‌నగర్ చెరువు(ఇందిరమ్మ చెరువు) ఎఫ్‌టీఎల్ ప్రాంతాల్లో పలు అక్రమ నిర్మాణాలు గుర్తించారు. జవహర్‌నగర్ మాజీ మేయర్ కావ్య ఫామ్‌హౌజ్‌పై ఫిర్యాదు రావడంతో వచ్చిన హైడ్రా అధికారులతో మాజీ మేయర్ మాట్లాడారు. జవహర్‌నగర్ కార్పొరేషన్ పరిధిలోని అన్ని అక్రమనిర్మాణాలు, కమర్షియల్ స్థలాలపై కూడా చర్యలు తీసుకోవాలన్నారు. మల్కాజిగిరి సర్కిల్ గౌతంనగర్ డివిజన్ మిర్జాలగూడలోని చిన్మయమార్గ్‌లో రోడ్డును ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను కమిషనర్ బుధవారం పరిశీలించారు. అలాగే మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని దమ్మాయి చెరువును రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులతో కలిసి హైడ్రా కమిషనర్ బుధవారం పరిశీలించారు. ఇక్కడ ప్లాట్లు విక్రయించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. హైడ్రా పేరుతో బెదిరిస్తే.. 1064కు సమాచారం ఇవ్వండి: ఏసీబీ... చెరువులను, నాలాలను ఆక్రమించి ప్రభుత్వ స్థలాల్లో నిర్మించిన అక్రమ కట్టడాలపై హైడ్రా ఉక్కుపాదం మోపుతోంది. ఇదే అదునుగా కొందరు ప్రభుత్వ ఉద్యోగులు, ప్రైవేటు వ్యక్తులు గతంలో వచ్చిన ఫిర్యాదులు, నోటీసల్ని చూపించి హైడ్రాకు ఫిర్యాదు చేస్తామని బిల్డర్లను బెదిరించి వసూళ్లకు పాల్పడుతున్నారు. దీంతో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు ఎవరైనా హైడ్రా పేరు చెప్పి డబ్బులు డిమాండ్ చేస్తే సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు. టోల్ ఫ్రీ నెంబరు 1064కు సమాచారం ఇవ్వాలని ఏసీబీ చీఫ్ సీవీ ఆనంద్ తెలిపారు.

## విజయవాడ అతలాకుతలం
## ప్రభుత్వ ఆసుపత్రి మార్చురికి పదుల సంఖ్యలో మృతదేహాలు




**మన వార్త** బుడమేరు వరద విజయవాడను అతలాకుతలం చేసింది. ఎడతెరపి లేకుండా కురిసిన వర్షాలకు బుడమేరు వాగు ఉప్పొంగి నగరంపై పడటంతో విజయవాడ ప్రజలు నాలుగురోజుల పాటు నరకం చూశారు. బుధవారం నాటికి వర్షాలు తగ్గుముఖం పట్టడంతో ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నారు. ఇదిలా ఉండగా... ఊహించని విధంగా వచ్చిన వరద చాలా కుటుంబాల్లో తీవ్ర విషాదం నింపింది. వాడలకు సంబంధించిన దృశ్యాలు హృదయవిదారకంగా ఉన్నాయి. మనసుని కలిచివేస్తున్న అలాంటి వీడియోల్లో ఇది ఒకటి... విజయవాడలోని చిట్టి నగర్లో చోటు చేసుకుంది ఈ హృదయ విదారక ఘటన. చిట్టినగర్ పరిధిలో 14 ఏళ్ల బాలుడు అదృశ్యమై వరద నీటిలో శవమై తేలాడు. మృతదేహాన్ని నడుములోతు నీటిలో తీసుకెళ్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరలవుతోంది. కొడుకుని తరలిస్తుండగా తల్లి రోదిస్తున్న దృశ్యాలు కంటతడి పెట్టిస్తున్నాయి. చేతికి అందివచ్చిన కొడుకు ఇలా అర్థాంతరంగా దూరమవాటాన్ని మించిన నరకం ఏ తల్లికి ఉండదని, ఈ పరిస్థితి పగవాడికి కూడా రాకూడదని కామెంట్ చేస్తున్నారు నెటిజన్లు. అంతే కాకుండా... విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురికి పదుల సంఖ్యలో మృతదేహాలను తరలించారు. పెద్ద దిక్కులను కోల్పోయిన కుటుంబ సభ్యులు, దిక్కు తోచని స్థితిలో చిన్నారులు ఇలా చాలా మంది 5 రోజులుగా మృతదేహాలు కోసం పడిగాపులు కాస్తున్నారు. రోజుల కొద్ది వరద నీళ్ళల్లో చిక్కుకొని ఉబ్బిపోయి డీకంపోజ్ అయిన మృతదేహాలు గుర్తు పట్టలేని స్థితిలో ఉండటం చూస్తే ఎంతటి రాతి గుండె అయినా కరగక మానదు.


## జైనూర్ ఘటనపై కేటీఆర్ స్పందన
### నిందితుడికి కఠిన శిక్ష పడేలా చూడాలి...



**మన వార్త** కొమురం భీం అసిఫాబాద్ జిల్లాలో గిరిజన మహిళపై ఓ వర్గానికి చెందిన వ్యక్తి లైంగిక దాడి, హత్యాయత్నం చేశాడు. కాగా ఈ ఘటనలో నిందితుడిని కాపాడేందుకు ప్రయత్నిస్తున్నారని అధివాసి సంఘాల వారు నిరసన తెలుపుతున్నారు. ఈ క్రమంలో నింధితుడి వర్గానికి చెందిన వర్గం, ఆధివాసి వర్గం మధ్య అల్లర్లు చెలరేగాయి. కాగా ఈ ఘటనలపై బీఆర్ఎస్ మాజీ మంత్రి కేటీఆర్ స్పందించారు. గిరిజన మహిళపై అత్యాచారయత్నం దారుణమని.. బాధితురాలికి రాష్ట్ర ప్రభుత్వం రూ.లక్ష ఇచ్చి చేతులు దులుపుకోవాలనుకుంటోందని..ఉద్రిక్తతలు అరికట్టడంలో ప్రభుత్వం విఫలమైందని.. జైనూర్‌లో తక్షణం శాంతి నెలకొల్పాలని కేటీఆర్ అన్నారు. అలాగే బాధితురాలికి మెరుగైన వైద్యం అందించాలని.. నిందితుడికి కఠిన శిక్ష పడేలా చూడాలని..కేటీఆర్ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కాగా వారం రోజులుగా జైనూర్ అట్టుడికి పోతుండగా.. 144 సెక్షన్ అమలు చేసిన పోలీసులు ఇంటర్నెట్ కట్ చేశారు. అలాగే సోషల్ మీడియాలో రెచ్చగొట్టే సందేశాలు పోస్ట్ చేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## ఉక్రెయిన్‌తో శాంతి చర్చలకు సిద్ధం అన్న రష్యా



**మన వార్త** గత కొన్నేళ్లుగా రష్యా-ఉక్రెయిన్ మధ్య జరుగుతున్న యుద్ధానికి ముగింపు పలకడానికి ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలు కూడా తీవ్రంగా కృషి చేన్తున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా రష్యా అధ్యక్షుడు పుతిన్ కీలక ప్రకటన చేశారు. ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని ముగించడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. రెండు వర్గాల మధ్య చర్చలకు భారతదేశం, చైనా, బ్రెజిల్ మధ్యవర్తిత్వం వహించవచ్చని ఆయన అన్నారు. రష్యాలోని వ్లాడివోస్టాక్ నగరంలో జరిగిన ఈస్టర్న్ ఎకనామిక్ ఫోరమ్‌లో జరిగిన ప్రశ్నోత్తరాల సెషన్‌లో పుతిన్ మాట్లాడుతూ, ఉక్రెయిన్‌తో శాంతి చర్చలను తాము ఎప్పుడు నిరాకరించలేదు. అయితే ఇస్తాంబుల్ ఒప్పందం ఆధారంగా జరగాలని అన్నారు. ఇటీవల ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఉక్రెయిన్ పర్యటన నుంచి తిరిగి వచ్చిన తర్వాత రష్యా అధ్యక్షుడి నుంచి శాంతి చర్చలకు అనుకూలంగా ఉన్నట్లు ప్రకటన వెలువడటం గమనార్హం. గతంలో చర్చల ఆలోచనకు సిద్ధంగా లేని పుతిన్ ఇప్పుడు యుద్ధానికి ముగింపు పలుకుతానని పేర్కొనడంతో ప్రపంచ దేశాల నాయకులు కూడా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రష్యాలోని కుర్స్క్ ప్రాంతంలో ఉక్రెయిన్ వేలాది మంది సైనికులతో దాడి చేసి దానిని స్వాధీనం చేసుకున్నప్పుడు కూడా చర్చల ఆలోచనను తిరస్కరించిన పుతిన్ తాజాగా ఉక్రెయిన్‌తో చర్చలకు సిద్ధంగా ఉన్నట్లు తెలవడం గమనార్హం.

# ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాలు



**–రాజన్న ఆలయ గోశాల కోడెల డెక్కల తొలగింపు..**

**వేములవాడ, సెప్టెంబర్ 05 (మన వార్త ప్రతినిధి నందు రావు):**వేములవాడ పట్టణ రోడ్లపై విచ్చలవిడిగా తిరుగుతున్న సుమారు 20 ఆవులు, కోడెలను రాజన్న గోశాలకు చేర్చి, విపరీతంగా డెక్కలు పెరిగిన ఆవుల, కోడెల డెక్కలను గురువారం వెటర్నరీ డాక్టర్ అభిలాష్ ఆధ్వర్యంలో వారి సిబ్బంది తొలగించారు. ఇటీవలనే సిద్ధిపేట జిల్లా నుండి బదిలీ పై వేములవాడ వచ్చిన వెటర్నరీ డాక్టర్ అభిలాష్ మర్యాద పూర్వకంగా ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ ను కలిశారు. అయితే పట్టణంలో చాలా వరకు అవులకు, కోడెలకు డెక్కలు పెరిగి నడవలేని పరిస్థితి లో ఉన్నాయని వెంటనే తొలగించి కాపాడాలని ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ ఆదేశించారు.కొత్తగా వచ్చిన వెటర్నరీ డాక్టర్ అభిలాష్ తన బృందం ఇవ్వాళ వాటికి ఉన్న డెక్కలను తొలగించారు. డెక్కల తొలగింపు పట్ల పట్టణ ప్రజలు, హిందూ సంఘాల నాయకులు, గో సంరక్షకులు, జంతు ప్రేమికులు హర్షం వ్యక్తం చేశారు.

## రాజన్న ఆలయంలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాట్లు



**వేములవాడ, సెప్టెంబర్ 05 (మన వార్త ప్రతినిధి నందు రావు):**

వినాయక చవితి రోజు రాజన్న ఆలయంలో అభిషేకాలు, కళ్యాణాలు రద్దు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో వినాయక చవితి సందర్భంగా తేదీ 7-9-2024 రోజు కళ్యాణాలు ,అభిషేకాలు, భక్తులచే నిర్వహించబడు ఆర్జిత సేవలు రద్దు చేసినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. కావున భక్తులు సహకరించగలరని కోరారు.

# గురువులను గౌరవించటం మన బాధ్యత



**–మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్......**

**వేములవాడ సెప్టెంబర్ 05 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**

గురుబ్రహ్మ గురువిష్ణు గురుదేవో మహేశ్వరః గురు సాక్షాత్ పరబ్రహ్మ తస్మైశ్రీ గురువేనమః అన్న నానుడి.సమాజానికి ఉత్తమ పౌరులను అందించే పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిని చేపట్టి అహర్నిశలు శ్రమిస్తున్న గురువు లందరికీ మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు. మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో విశ్రాంత ఉపాధ్యాయులు పాత విశేషం, చల్లా సత్తయ్య, తంగిడిక కోటేశ్వర శర్మ, ఇప్పపూల దేవయ్య, నందిపేట సత్యనారాయణ యాదవ్, సిద్ధంశెట్టి రాజేశం, మధు మహేష్ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు ట్రస్టు సభ్యులు గొంగళ్ల రవికుమార్, పొలాస రాజేందర్, ప్రతాప నటరాజు, నంది సాయి, పసుల శ్రీనివాస్, గోగికారి సత్యం తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ చేయాలి..



**–కలెక్టర్ సందీప్ కుమార్ ఝా...**

**–పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆద్వర్యంలో 2 వేల విగ్రహాల తయారీ...**

**వేములవాడ, సెప్టెంబర్ 05 (మన వార్త ప్రతినిధి నందు రావు):**

పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆద్వర్యంలో తయారు చేసిన,2 వేల మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపు నిచ్చారు. వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆద్వర్యంలో తయారు చేసిన మట్టి గణపతి విగ్రహాలను జిల్లా సమీకృత కార్యాలయాల సముదయంలోని తన ఛాంబర్లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా చేతుల మీదుగా గురువారం పంపిణీ చేశారు. సిరిసిల్ల, వేములవాడ పట్టణాల, ఆయా గ్రామాల్లో విగ్రహాలు పంపిణీ చేయాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ భిక్షపతి, జీఎం ఇండస్ట్రీస్ భారతి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎదురుగట్ల గ్రామంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చెక్కును అందజేయుట



**వేములవాడ, సెప్టెంబర్ 05 (మన వార్త ప్రతినిధి నందు రావు):**ఎదురుగట్ల గ్రామంలో జడ రజిత శ్రీకాంత్ కుమార్తె అనారోగ్యంతో బాధపడుతుండగా వారికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన ఎదురుగట్ల కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సోయినేని కరుణాకర్ గ్రామ శాఖ అధ్యక్షులు పొన్నం మల్లేశం ఈ ర పెల్లి రామస్వామి పొన్నం నాగేందర్ ఎగుర్ల శ్రీనివాస్ ఎడెల్లి మనోహర్ జడ వెంకటేశం బొమ్మన శ్రీనివాస్ ఎగుర్ల నాగరాజ్ పులి దేవయ్య పాల్గొన్నారు.

## గురుకులాలలో గెస్ట్, పార్ట్ టైం ఉద్యోగులను కొనసాగించాలి..




**–సమాచార హక్కు రాష్ట్ర అధ్యక్షులు దొగ్గలి శ్రీధర్.**

**కరీంనగర్,సెప్టెంబర్05( మన వార్త ప్రతినిధి):**

గురుకులాల్లో పని చేస్తున్న గెస్ట్, పార్ట్ టైం ఉద్యోగులను కొనసాగించాలని సమాచార హక్కు రాష్ట్ర అధ్యక్షులు దొగ్గలి శ్రీధర్ గురుకులాల సెక్రటరీలను, ప్రభుత్వాన్ని ఒక ప్రకటన ద్వారా కోరారు. పాత వారిని తొలగించి కొత్తవారిని తీసుకోవడంలో అంతర్యం ఏమిటని వారు ప్రశ్నించారు. ఏండ్ల తరబడి అన్ని గురుకుల సొసైటీలలో పాతవారు బోధిస్తుంటే, మళ్లీ కొత్త వారికి డెమోలు నిర్వహించి రిక్రూట్మెంట్ చేసుకునే వరకు కాలం వృధాగా విద్యార్థులు పాఠశాలలో ఎదురుచూపులే తప్ప ఇంకేం లేదని అన్నారు. అవకాశం ఉన్నచోట పాతవారిని విధులుల తీసుకోవాలని కోరారు. పేద విద్యార్థులు చదువుకుంటున్నటువంటి గురుకులాల్లో ఇప్పటికే బోధించే ఉద్యోగులను తొలగించడం వల్ల విద్యార్థుల చదువుకు ఆటంకాలు ఏర్పడతాయి, ప్రస్తుతం కొనసాగుతున్న గెస్ట్, పార్ట్ టైం ఫ్యాకల్టీని కొనసాగించాలని కోరారు.

## మాదిగ సంక్షమా సంఘం ఆధ్వర్యంలో ఏనుగు తిరుపతిరెడ్డికి ఘనంగా సన్మానం..



**–గ్రామా అభివృద్ధి కొరకు మా కుటుంబం, ముందుంటుంది...**

**వేములవాడ, సెప్టెంబర్ 05 (మన వార్త ప్రతినిధి నందు రావు):**

ప్యాక్స్ చైర్మన్, కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ ఏనుగు తిరుపతిరెడ్డి ప్రజాసేవ కోసం తమ కుటుంబం ముందుంటుందని ప్యాక్స్ చైర్మన్, కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ ఏనుగు తిరుపతిరెడ్డి అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ విలీన గ్రామం శాత్రాజుపల్లి వార్డులో మాదిగ సంక్షమా సంఘం ఆధ్వర్యంలో ఏనుగు తిరుపతిరెడ్డిని ఘనంగా సన్మానించారు. కెడిసిసి బ్యాంకు డైరెక్టర్ కావడం సంతోషకరమని రెడ్డి సంఘం సభ్యులు కొనియాడారు. ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ప్రజాసేవలో తమ కుటుంబం ముందుంటుందని, ప్రజా సేవే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. గత కొద్ది సంవత్సరాలుగా తమ కుటుంబానికి రైతులతో, ప్రజలతో విడదీయని సంబంధాలు ఉన్నాయన్నారు. సన్మానించిన సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు గుడిసె మనోజ్ కుమార్ కార్యదర్శి తుమ్మల ప్రవీణ్ వేములవాడ న్యాయవాదుల సంఘ అధ్యక్షులు గుడిసె సదానందం సంఘ సభ్యులు గుడిసె మనోజ కుమార్,గుడిసె అనిల్ కుమార్,పురుషోత్తం ,మహేందర్,మెట్ట ఆనంద్ ,నర్సయ్య ,లింగాల గుడిసె హరీష్ మనోజ్,శంకర్,ఎల్లయ్య ,రాజయ్య ,యేసు తదితర్లు పాల్గొన్నారు.

# యువత గంజాయి మత్తుపదార్థాలకు బానిస కావద్దు



**–విద్యార్థి దిశ చాలా కీలకం...**

**–సమయాన్ని వృధా చేయవద్దు చాలా విలువైంది సమయం**

**–గజ్వేల్ సీఐ బి.సైదా...**

**గజ్వేల్ సెప్టెంబర్ 5(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని విద్యార్థినీ, విద్యార్థులు గుర్తుంచుకొని ఇష్టపడి చదువుకొని ఉన్నతశిఖరాలకు ఎదగాలని గజ్వేల్ సీఐ బి.సైదా అన్నారు.గురువారం గజ్వేల్ గీతాంజలి జూనియర్ కాలేజ్ లో విద్యార్థుల కు సైబర్ నేరాలు,గంజాయి,మత్తు పదార్థాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ సైదా మాట్లాడుతూ మనిషి మనుగడకు చదువు, సంస్కారము, క్రమశిక్షణ, పెద్దలను, గురువులను గౌరవించడం చాలా ముఖ్యమన్నారు.మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి విద్యార్థులు తెలిపారు. షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాలు ర్యాగింగ్,ఇవిటీజింగ్,పోక్సో, షీ టీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల పై అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్, మాటలు నమ్మవద్దని, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుందన్నారు.మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాధ్యతన్నారు.చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దని,ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు. డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలన్నారు. సామాజిక రుగ్మతల గురించి, చదువుకునే సమయంలో చెడు అలవాట్లకు బానిసలు కావద్దని సూచించారు.

# తల్లిదండ్రుల తర్వాత స్థానం గురువులదే




**–గురువులను దైవంగా భావించే సంస్కృతి మనదని...**

**మహబూబ్ నగర్. సెప్టెంబర్. 05. (మన వార్త ప్రతినిధి ).**

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవానికి జిల్లా కలెక్టర్ హాజరై మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటామని, గురువులను దైవంగా భావించే సంస్కృతి మనదని, తల్లిదండ్రుల తర్వాత గురువులదే స్థానం అని, గురువులు పౌరులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారందరూ ఉత్తమ పౌరులుగా తయారయ్యేలా చూడాలని అన్నారు. విద్యార్థులకు విద్యతో పాటు, క్రమశిక్షణ, సమాజంపై అవగాహన, కమ్యూనికేషన్ స్కిల్స్, హ్యాండ్ రైటింగ్, వ్యక్తిగత పరిశుభ్రత, పెద్దలను గౌరవించే విధానాలను వారికి నేర్పాలని, ఇంట్లో తల్లితండ్రులు చెబితే పిల్లలు అంతగా గుర్తించుకోరని కానీ పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులకు ఏం చెప్తే అది విద్యార్థులు ఎక్కువ కాలం గుర్తుంచుకుని దానిని పాటిస్తారని ఆమె అన్నారు. ప్రైమరీ టీచర్లకు చాలా ఓపిక, సహనం ఉండాలని, విద్యార్థుల భవిత, భవిష్యత్తు ప్రతి ఉపాధ్యాయుడిపై ఉందని, ముఖ్యంగా ప్రైమరీ టీచర్లు పై ఉందని ఎందుకంటే ఒక విద్యార్థి మొదటగా పాఠశాలలో చేరినప్పుడు ఏవైతే నేర్చుకుంటారో అది ఎల్లకాలం గుర్తించుకుంటూ నేర్చుకున్న క్రమశిక్షణ, చదువు వంటివి హై స్కూల్ / కళాశాల దశలో వారికీ అలవాటు అవుతుందని ఆమె అన్నారు. మా నాన్న ఉపాధ్యాయుడిగా ఎన్నో సంవత్సరాలు విద్యానందించి పాత్రికేయుడిగా అలాగే కవిగా పనిచేసారని, అలాగే మా అమ్మ టీచర్ గా ఎన్నో సంవత్సరాలు విద్యార్థులకు విద్యానందించారని ఆమె తెలిపారు.

## నూతన భవనాలకు అంచనాలు సిద్ధం చేయండి ఎమ్మెల్యే కోనంనేని



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 5 (మన వార్తా ప్రతినిధి )**

కొత్తగూడెం ఆర్టీసీ బస్టాండును సందర్శించి పరిశీలించిన ఎమ్మెల్యే కోననేని కొత్తగూడెం: ఆర్టీసీ బస్టాండు భవనాలు పూర్తిగా శిథిలావస్థకు చేరిందని, దీన్ని మరమ్మత్తులు చేయడంవల్ల సమస్య పునరావృతం అయ్యోపరిస్థితులు నెలకొటాయని కొత్తగూడెం శానససభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం ఆర్టీసీ బస్టాండును గురువారం అయన సందర్శించారు. శిథిలావస్థకు చేరిన భవన సముదాయంపై ఆందోళన వ్యక్తం చేశారు. అందుతున్న సేవలు, బస్టాండు ఆవరణలో సౌకర్యాలను ప్రయాణికులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ యాభై ఏండ్లక్రితం నిర్మించిన నిర్మాణం కావడంతో పూర్తిగా శిథిలావస్థకు చేరిందని, ప్రమాదాలు జరిగే పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. తాత్కాలిక మరమ్మత్తులతో నిధులు వృధాకావడం మినహా ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. అక్కడి నుంచే ఆర్టీసీ సీఈ, ఈఈతో ఫోన్లో మాట్లాడి నూతన భవనాల నిర్మాణాన్ని ప్రతిపాదనలు, అంచనాలు సిద్ధం చేసి సమర్పించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వంతో, ఆర్టీసీ ఉన్నతాధికారులతో చర్చించి నూతన భవనాల నిర్మాణంకోసం వత్తిడి తెస్తానని తెలిపారు. బస్టాండు పరిసరాలను శుభ్రంగా ఉంచాలని అధికారులకు సూచించారు. బ్రీత్ ఎనలైజర్ మిషన్ల లోపాలవల్ల సిబ్బంది ఇబ్బందులకు గురిఅవుతున్నారని, దీన్ని తక్షణ రద్దు చేయాలనీ, కార్మికులను క్రమబద్ధీకరించి, ప్రయాణికుల రద్దీ దృష్ట్యా సర్వీసులను పెంచాలని తదితర అంశాలపై ప్రభుత్వంతో చర్చిస్తానని తెలిపారు. సర్వీసులను పెంచాలని, గతంలో రద్దైన హైదరాబాద్ సర్వీసులను పునరుద్ధరించాలని, కొత్తగూడెం డిపోకు మంజూరై ఇతర ప్రాంతాలకు మళ్లించిన లహరి, కొత్త డీలక్స్ బస్సులను, డిప్యూటేషన్ పై పంపిన సిబ్బందిని తిరిగి రప్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు.

# పదవి ఉన్నా లేకున్నా ప్రజలకు అండగా నేనున్నా

**–మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి**

**మహమ్మదాబాద్. సెప్టెంబర్.05. (మన వార్త ప్రతినిధి ).**

పదవిలో ఉన్నా లేకున్నా ప్రజలకు ఎలాంటి ఆపదలు వచ్చినా ముందుండే వ్యక్తి పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి మహమ్మదాబాద్ మండల ప్రజలు, బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, అంటున్నారు. మండల పరిధిలో వెంకటరెడ్డి పల్లి గ్రామంలో బిఆర్ఎస్ కార్యకర్త బోడి వెంకటయ్య అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గురువారం వెంకటరెడ్డి పల్లి చేరుకొని మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే గత నెలలో షేక్ పల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ హజీమ్ గుండెపోటుతో మరణించారు. ఆ మృతుడికి ఇప్పటివరకు రైతుభీమా రాలేదని తెలుసుకొని హజీమ్ కుటుంబ సభ్యులతో మాట్లాడి సరైన పత్రాలు తీసుకొని వీరికి రైతు భీమా వచ్చేలా చూడాలని మండల వ్యవసాయ అధికారికి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, వెంకటరెడ్డి పల్లి మాజీ సర్పంచ్ లు శమంతకమణి బాలవర్ధన్ రెడ్డి, యువ నాయకులు జోగుకృష్ణగౌడ్ , శ్రీ వర్ధన్ రెడ్డి, ఇప్పలి సాయి, మంగలి శివ, చందు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి విగ్రహాలు శ్రేయస్కరం మున్సిపల్ చైర్మన్ రాజమౌళి



**-మట్టి వినాయకులను పూజిద్దాం....**
**-పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం....**

**గజ్వేల్ సెప్టెంబర్ 5(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయంలో గురువారం మున్సిపల్ చైర్మన్ %చీఎ%.రాజమౌళికి గజ్వేల్ మండల కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాలు అందజేశారు . ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలను పూజించాలని, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల పర్యావరణానికి హాని కలుగుతుందని మట్టి గణపతి విగ్రహాలు పూజించడం ద్వారా పర్యావరణం కు మేలు కలుగుతుందని అన్నారు. అలాగే వినాయక మండపాల వద్ద నవరాత్రి ఉత్సవాలు ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో, సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఎక్కడ కూడా ఎలాంటి ఆటంకం కలగాకుండా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కుమ్మర సంఘం ప్రధాన కార్యదర్శి నాగపురి రమేష్, గజ్వేల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కొలిచెలిమె స్వామి, గజ్వేల్ మండల అధ్యక్షులు నాగపురి బాబు, మండల ప్రధాన కార్యదర్శి తోవ్వల యాదగిరి, మండల ఉపాధ్యక్షులు కొలిచెలిమె మల్లేశం, కొలిచెలిమె పోచయ్య, సేగ్గారి కొండల్, కానుగుల రమణాకర్, కుమ్మరి కిషోర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం




**జహీరాబాద్, సెప్టెంబర్ 5( మన వార్త ప్రతినిధి టి అశోక్ కుమార్):** ప్రభుత్వ ఆయా శాఖల అధికారులతో ఎమ్మెల్యే మాణిక్ రావు సమీక్ష సమావేశ నిర్వహించారు. జహీరాబాద్ పురపాలక సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పోలీస్, రోడ్లు భవనాలు, పురపాలక సంఘం, వైద్య, అగ్నిమాపక, విద్యుత్తు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వినాయక చవితి, నిమజ్జనం తో పాటు మీలాద్ ఉన్ నబి పండుగల సమయంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాలని, అలాగే ప్రజల మధ్య ఎలాంటి గొడవలు జరగకుండా చూడాలని అన్నారు. గణపతి మండపాల పరిసర ప్రాంతాలలో పరిశు భ్రంగా ఉంచాలని, భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. శోభాయాత్ర జరిగే ప్రదేశాల్లో గుంతల మరమ్మతులు చేసి, విగ్రహాల తరలింపులో ఆటంకం లేకుండా, అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడం చేయాలని అన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చూడాలని, అప్రమత్తంగా ఉండి ఫైర్ ఇంజన్ లను అందుబాటులో ఉంచాలని అని అన్నారు. ఫస్ట్ ఎయిడ్ కిట్ లు, ఔషదాలు సిద్దంగా ఉంచాలని అని అన్నారు. నారింజ వద్ద, పట్టణ ప్రధాన కూడళ్లలో లైట్లు, మండపాల వద్ద కరెంట్ తీగులను సక్రమంగా ఉండాలని చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## హైస్కూల్ వేములవాడ లో మహిళా శిశు సంరక్షణ పై అవగాహన కార్యక్రమం



**వేములవాడ సెప్టెంబర్ 5(మన వార్త ప్రతినిధి కొమురవెల్లి సంతోష్ కుమార్)** శ్రీ సరస్వతీ శిశు మందిర్ వేములవాడ లో ఈరోజు మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు పోలీస్ శాఖ వారి సంయుక్త ఆధ్వర్యంలో మహిళా శిశు సంరక్షణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ ఎంపవర్మెంట్ కోఆర్డినేటర్ శ్ శోభా మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో మహిళలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఫోన్ కాల్స్, టీజింగ్ లు, అత్యాచారాలు ఇలా అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారికి రక్షణ కోసం ప్రత్యేకంగా ప్రభుత్వం "షీ" టీం లు ఏర్పాటు చేసిందని , అలాగే చిన్న పిల్లలు కిడ్నాప్ లకు గురవుతున్నారని, బాల కార్మికులుగా పని చేస్తున్నారని వారికి సహాయం చేయడానికి టోల్ ఫ్రీ నెంబర్ 1098 ఎప్పుడు పని చేస్తుందని, మహిళలు, పిల్లలు హెల్ప్ లైన్ నెంబర్ లను వినియోగించుకోవాలని సూచించారు అలాగే బాలికలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి స్పష్టమైన అవగాహన కల్పించారు. వేములవాడ **ASI** సోనా మాట్లాడుతూ మహిళలు , బాలికల రక్షణ కోసం "షీ" టీం లు పని చేస్తున్నాయని, ఏవైనా ప్రమాదాలు ఎదురైనప్పుడు ధైర్యం గా ఎదుర్కోవాలని,ఏ సమయంలో నైనా ధైర్యం గా ఒక్క ఫోన్ చేస్తే పోలీస్ డిపార్ట్మెంట్ మీకు రక్షణ కవచం గా నిలబడుతుందని తెలిపారు.

## జహీరాబాద్ పట్టణం లో పర్యటించిన సెట్విన్ చైర్మన్



**జహీరాబాద్, సెప్టెంబర్ 5 ( మన వార్త ప్రతినిధి టి అశోక్ కుమార్):** తెలంగాణ రాష్ట్ర సెట్విన్ ఛైర్మన్ గిరిధర్ రెడ్డి జహీరాబాద్ పురపాలక సంఘం కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి తో కలిసి పట్టణంలోని పలు కాలనీల్లో పర్యటించారు. అల్లీపూర్, మూస నగర్, పయ్యాజ్ నగర్ లో భారీ వర్షాల కారణంగా ధ్వంసమైన రోడ్లు, మురికి కాలువలను పరిశీలించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ కమీషనర్ కు గిరిధర్ రెడ్డి సూచించారు. అనంతరం జహీరాబాద్ అల్గోల్ మధ్య జరుగుతున్న బ్రిడ్జి, రోడ్డు పనులను వేగవంతం చేయాలని సంభందిత శాఖ అధికారులకు ఆదేశించారు. అక్కడి నుండి కోత్తూరు బి నారింజ ప్రాజెక్టును సందర్శించారు. పలువురు నాయకులు, ప్రభుత్వ సిబ్బంది పర్యటనలో పాల్గొన్నారు.

## కిడ్స్ కాన్వెంట్ స్కూల్ లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు




**వేములవాడ సెప్టెంబర్ 05 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
వేములవాడ: కిడ్స్ కాన్వెంట్ స్కూల్లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు జరిపారు ఈ కార్యక్రమంలో భాగంగా సర్వేపల్లి రాధాకృష్ణ గారి నీ స్మరించుకుంటూ వారి చిత్రమాలకు పూలమాలలు సమర్పించారు అనంతరం విద్యార్థులు ఉ పాధ్యాయులను శాలువాలతో సన్మానం చేసి వారి గురుభక్తిని చాటుకున్నారు అలాగే ఉపాధ్యాయులు విద్యార్థులకు టీచర్స్ డే యొక్క ప్రాముఖ్యతను, సమాజంలో గురువు యొక్క ప్రాముఖ్యత వివరించారు అనంతరం విద్యార్థులు గురువులతో తమకు ఉన్న సంబంధం తమ అనుభవాలను ఉ పాధ్యాయులతో పంచుకున్నారువిద్యార్థులు తమ ఆటపాటలతో అందర్నీ అలరించారు ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ నరాల దేవేందర్ ,ప్రిన్సిపాల్ ధరక్షన్ వసూపియా, టీచర్స్ పాల్గొన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**జహీరాబాద్ సెప్టెంబర్ 5 ( మన వార్త ప్రతినిధి టి అశోక్ కుమార్):** జహీరాబాద్ నియోజకవర్గ పరిధిలో ఝరాసంగం మండల కేంద్రం విజ్ఞాన్ జ్యోతి పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులచే స్వయంపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయు లుగా తమ పాత్రను పోషించారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ బొగ్గుల నాగన్న విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భావి తరాల నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైనది అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులు తమ ఉపాధ్యాయులందరినీ ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో విద్యార్థులు వివిధ సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్వేతా, ఉ పాధ్యాయులు మల్లయ్య, బి సాయికుమార్, బి శ్రావణి, బి ఈశ్వరమ్మా, స్రవంతి, నాగ జ్యోతి, రోజా, జి లక్ష్మి, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నాయకుల,అధికారుల ఫోన్ల ట్యాపింగ్ జరుగుతుంది..



**జమ్మికుంట, సెప్టెంబర్ 05( మన వార్త ప్రతినిధి):**
తెలంగాణలో పరిపాలన దరిద్రంగా జరుగుతుంది. ఎమ్మెల్యే,ఎంపి ల పోన్లు ట్యాపింగ్ జరుగుతుంది. మీ పార్లమెంట్ పరిధిలో సిపి ఫోన్ ట్యాప్ జరిగినప్పుడు ఎందుకు స్పందించరు,ఖచ్చితంగా సీబీఐ విచారణ జరిపించాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు. జమ్మికుంట పట్టణంలోని మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వర్ రావు నివాసంలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూనా ఫోన్ ప్రభుత్వం ట్యాప్ చేస్తుంది. ప్రతి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపిల ఫోన్లు ట్యాపింగ్ జరుగుతుంది. మేము ఎక్కడికి వెళ్లిన వారికి సమాచారం ఉంటుంది. మా పర్సనల్ ఇన్ఫర్మేషన్ ఎలా వస్తుందని ప్రశ్నించారు. సిపి టేలి కాన్ఫరెన్స్ పెట్టుకోవడం పర్సనల్ విషయం. సిపి ఫోన్ కూడా ట్యాప్ జరుగుతుంది. మా ఫోన్ చేయరని గ్యారంటీ ఏమిటి అని ప్రశ్నించారు. మానకొండూర్ శాసనసభ్యుడు హైదరాబాదులోని మంత్రి పొన్నం ప్రభాకర్ నివాసంలో ఒక ఛానల్ కు ఇంటర్వ్యూ ఇచ్చారని, ఆ ఇంటర్వ్యూలో కరీంనగర్ సిపి నుంచి మానకొండూరు సిఐ కి వీడియో కాన్ఫరెన్స్ రావడంలేదని ఎలా చెప్పారని ఆయన ప్రశ్నించారు. సిపి టెలి కాన్ఫరెన్స్ గోప్యంగా ఉంటుందని అయినప్పటికీ మానకొండూరు శాసనసభ్యుడికి ఆ విషయం తెలిసిందంటే కరీంనగర్ సి.పి ఫోన్ కూడా ట్యాప్ చేశారని అర్థమవుతుందన్నారు. కరీంనగర్ లో ఉన్న అధికారుల అందరి ఫోన్లు చేస్తున్నట్టు ఇంటర్వ్యూలో శాసనసభ్యుడు చెప్పకనే చెప్పారన్నారు. పోలీస్ యంత్రాంగం ఒక సెక్యూరిటీ వింగ్. ప్రజల సేఫ్టీవింగ్, అలాంటి పోలీస్ ల ఫోన్ ట్యాప్ చేయడం సిగ్గు చేటన్నారు. సీపీ సీఐకి కాన్ఫరెన్స్ పెడుతలేరని మంత్రికి, ఎమ్మెల్యేకు ఎలా తెలుసు అని ధ్వజమెత్తారు. రుణ మాఫీ కాక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కేవలం 40శాతం మందికి మాత్రమే రుణమాఫీ జరిగింది. ఏక కాలంలో రుణ మాజీ చేస్తామని చెప్పింది ముఖ్యమంత్రి కదా అని ప్రశ్నించారు . ప్రభుత్వం పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తుందని, రైతులంతా రైతు వేదికల వద్ద పడిగాపులు కాస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రైతుల రుణమాఫీ మొత్తం కావాలంటే 49 వేల కోట్లు అవసరం ఉంటుందని బ్యాంకర్లు చెప్పినప్పటికీ వాటిని కటింగ్ చేసి అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల సందర్భంగా పూర్తి రుణమాఫీ చేయాలంటే 40,000 కోట్లు సరిపోతాయని చెప్పారన్నారు.

# గణేష్ మండపలకు ఆహ్వానం



**కుత్బుల్లాపూర్,సెప్టెంబర్,05,(మన వార్త)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శ్రీ సాయి బాలాజీ ఎనక్లేవ్ అసోసియేషన్- మల్లంపేట్, గణేష్ ఉత్సవ కమిటీ- జర్నలిస్ట్ కాలనీ మరియు సాయి అనురాగ్ కాలనీ సేవ సమితి- బాచుపల్లి వాసులు గణేష్ మహోత్సవం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి గారిని కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో %చీవీజ% కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి,18 డివిజన్ కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, మాజీ వార్డ్ మెంబెర్ %జ౧% .జీతయ్య ముదిరాజ్, రాంచందర్ నాయక్ మరియు పలువురు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన యం సురేష్



**జహీరాబాద్, సెప్టెంబర్ 5 ( మన వార్త ప్రతినిధి టి అశోక్ కుమార్):** జహీరాబాద్ నియోజకవర్గం ఝరాసంగం మండలం క్రిష్ణాపూర్ ప్రాథమికోన్నత పాఠశాల నుండి యం సురేష్ ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డును పొందారు. తన సేవలను గుర్తించి ఎంపిక చేసి, అభినందించినందుకు మండల విద్యాధికారి, జిల్లా అధికారులకు సురేశ్ ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థుల అభివృద్ధికై మరింత కృషి చేసేలా బాధ్యత పెరిగిందని, భవిష్యత్తులో విద్యార్థుల విద్యాభివృధికి మరింత కృషి చేస్తానని అన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం..



**మహమ్మదాబాద్. సెప్టెంబర్.05.(మన వార్త ప్రతినిధి )**
మహమ్మదాబాద్ మండలంలోని నంచర్ల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కేంద్ర ప్రాథమిక పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకుని 136 జయంతిని ఉ పాధ్యాయులందరికీ మాజీ సర్పంచ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేఎం.నారాయణ తన సొంత ఖర్చులతో శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేందర్ రెడ్డి కేంద్ర ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేణుకాదేవి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కె.ఎం నారాయణ పాఠశాల చైర్మన్ అంబిక మాజీ గ్రంథాలయ చైర్మన్ గోపాల్ రెడ్డి వార్డు మెంబర్ వీరాజీ మధుమోహన్ యాదవ్ ఉపాధ్యాయిని ఉ పాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**జహీరాబాద్ సెప్టెంబర్ 5 ( మన వార్త ప్రతినిధి టి అశోక్ కుమార్):** జహీరాబాద్ నియోజకవర్గ పరిధిలో ఝరాసంగం మండల కేంద్రం విజ్ఞాన్ జ్యోతి పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులచే స్వయంపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయు లుగా తమ పాత్రను పోషించారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ బొగ్గుల నాగన్న విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భావి తరాల నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైనది అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులు తమ ఉపాధ్యాయులందరినీ ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో విద్యార్థులు వివిధ సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్వేతా, ఉపాధ్యాయులు మల్లయ్య, బి సాయికుమార్, బి శ్రావణి, బి ఈశ్వరమ్మా, స్రవంతి, నాగ జ్యోతి, రోజా, జి లక్ష్మి, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో గురుపూజోత్సవం



**గంభీరావుపేటసెప్టెంబర్ 5మన వార్త ప్రతినిధి**

గంభీరావుపేట మండల కేంద్రంలోని విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో డా, సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మ దినోత్సవం సందర్భంగా పాఠశాలలో గురు పూజోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించి, విద్యార్థులందరికీ గురువు యొక్క ప్రాముఖ్యతను వివరించటం జరిగింది. తదుపరిగురువులందరికీ సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, డైరెక్టర్ లు, ఉపాద్యాయ బృందం మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# గోవాకు వెళ్లి హైదరాబాదుకు మందు సీసాలతో ఎయిర్ పోర్ట్ లో అడ్డంగా బుక్ అయ్యారు



**సెప్టెంబర్ 5( మన వార్త ప్రతినిధి)**

శంషాబాద్ ఎయిర్ పోర్టులో కస్టమ్స్ అధికారుల రూ. 12 లక్షల విలువైన మద్యాన్ని పట్టుకున్నారు. వివరాల్లోకివెళితే. ఇటీవల 12 మంది గోవాకు వెళ్లారు. అక్కడ ఫుల్ గా ఎంజాయ్ చేసి తిరిగివచ్చేటప్పుడు హైదరాబాద్‌కు పెద్ద ఎత్తున నాన్ డ్యూటీ మద్యాన్ని అక్రమంగా తీసుకొచ్చారు. దీంతో వారిపై అనుమానం వచ్చిన కస్టమ్స్ అధికారులు వారి లగేజీని చెక్ చేయగా 415 మద్యం బాటిళ్లు లభ్యమయ్యాయి. వీటి విలువ సుమారుగా రూ. 12 లక్షలు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. 415 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ పోలీసులు. 12 మంది నిందితులపై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నారు. ఎక్సైజ్ ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ విబి కమలాసన్ రెడ్డి , డిసి రంగారెడ్డి దశరథ్, ఏసి ఆర్ కిషన్, ఏఈ ఎస్ జీవన్ కిరణ్ ఎన్ఫోర్స్‌మెంట్ టీములు రెండు, శంషాబాద్ డిటిఎఫ్ ఎక్సైజ్ పోలీస్ టీమ్ కలిసి టీమ్స్ కలిసి ఈ రాకెట్ గుట్టును రట్టు చేశారు.

# 7 లోపు వరద నష్టం వివరాలు సమర్పించండి తెలంగాణ సీఎస్ శాంతి కుమారి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 5 (మన వార్తా ప్రతినిధి )**

7 లోపు నష్టం వివరాలు సమర్పించండి అధికారులను ఆదేశించిన సీఎస్ శాంతి కుమారి హైదరాబాద్ రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలకు సంభవించిన ఆస్తి, ప్రాణ నష్టం వివరాలను 7వ తేదీలోగా సమర్పించాలని సీఎస్ శాంతి కుమారి ఆదేశించారు. వర్షాలు, వరదలతో జరిగిన నష్టం అంచనా వేయడంపై సెక్రటేరియెట్ లో వివిధ శాఖల కార్యదర్శులు, హెచ్‌ఓడీలతో మంగళవారం సీఎస్ సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఇప్పటికీ అనేక జిల్లాల్లో వానలు, వరదలు తగ్గుముఖం పట్టలేదని తెలిపారు. జరిగిన నష్టాన్ని అంచనా వేయడానికి సంబంధిత శాఖల బృందాలను క్షేత్రస్థాయికి పంపి జీపీఎస్ కోఆర్డినేట్ లతో సహా సమర్పించాలని చెప్పారు. ప్రతి జిల్లాకో స్టేట్ డిజాస్టర్ మెనేజ్ మెంట్ ఫోర్స్ లను ఏర్పాటు చేయడానికి కావాల్సిన నిధులు, సిబ్బంది, పరికరాల వివరాలు వెంటనే సమర్పించాలని పేర్కొన్నారు. వర్షాలతో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా వెంటనే తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

# డిబిఎల్ కంపెనీ నిర్లక్ష్యంతో కోతకు గురైన పంట పొలం...



**-ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్న రైతు....**

**శంకరపట్నం, సెప్టెంబర్ 05(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

తన పంట పొలం కోతకు గురై తీవ్రంగా నష్టపోయినట్లు రైతు చెన్నవేని మల్లేశం బోరున విలపించాడు. వివరాల్లోకి వెళ్ళితే.. కరీంనగర్ జిల్లా మనకొండూర్ నియోజకవర్గం శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామానికి చెందిన చెన్నవేని మల్లేశం వరి పంట పొలం కోతకు గురైంది. రైతు తెలిపిన వివరాల ప్రకారం.. కరీంనగర్ - వరంగల్ జాతీయ రహదారి విస్తరణ పనులు నిర్వహిస్తున్న డి,బి,ఎల్, కంపెనీ కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లనే తన పంట పొలం కోతకు గురైందని రైతు ఆవేదన వెళ్ళబుచ్చాడు. పైప్ లైన్ కూడా ధ్వంసం అయినట్లు రైతు తెలిపాడు. కేశవపట్నం వాగు ఇంతకు ముందు వున్నచోట సదరు కాంట్రాక్టర్ మట్టి పోయడం వల్లనే తనకు చెందిన సుమారు 5 గుంటల పట్టా వ్యవసాయ పంట పొలం కోతకు గురైందని తెలిపాడు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల తనకు తీవ్ర నష్టం వాటిల్లిందని ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకొని తనకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని రైతు మల్లేశం ప్రభుత్వాన్ని కోరుతున్నాడు.

# అర్కండ్ల వాగును సందర్శించిన ఏసిపి



**శంకరపట్నం, సెప్టెంబర్ 05 (మనవార్త ప్రతినిధి నేరెళ్ళ సంతోష్)**

అర్కండ్ల వాగు వరద ఉధృతిని గురువారం హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి సందర్శించారు. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు ఎగువ నుండి వరద నీరు పోటెత్తడంతో కన్నాపూర్, అర్కండ్ల ధర్మారం గ్రామాల మధ్య వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. ఆ రహదారి గుండా ప్రయాణిస్తున్న ప్రయాణికులు వాగు దాటుతున్న సందర్భంలో చాలా ప్రమాదాలు జరిగాయని, ఆ ఘటనలలో కొంతమందికి కాళ్లు,చేతులు విరిగాయని అర్కండ్ల గ్రామ మాజీ సర్పంచ్ అనిత- శ్రీనివాస్, గ్రామస్తులు ఏసిపి కి వివరించారు. స్థానిక రైతులతో, గ్రామస్తులతో మాట్లాడి వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నప్పుడు వాగు దాటే ప్రయత్నం చేయకూడదని ప్రత్యామ్నాయ మార్గం ఎంచుకోవాలని సూచించారు. ఆయన వెంట హుజురాబాద్ రూరల్ సీఐ పులి వెంకట్ , కేశవపట్నం ఎస్సై కొత్తపల్లి రవి, ధర్మారం గ్రామ మాజీ సర్పంచ్ మహేందర్ రెడ్డి, సంతోష్, ఉన్నారు.

# సంస్కారంతో కూడిన విద్యను అభ్యసించడమే విద్యార్థుల కర్తవ్యం



**గండీడ్. సెప్టెంబర్ .05.( మన వార్త ప్రతినిధి )**

భారతదేశ రెండవ రాష్ట్రపతి భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకుని గండీడ్ మండలం కొమిరెడ్డిపల్లి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి పవార్ అధ్యక్షత గురుపూజోత్సవ కార్యక్రమ వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులుగా తన జీవితాన్ని మొదలు పెట్టి అంచెలంచెలుగా ఎదుగుతూ భారతదేశానికి ప్రథమ పౌరుడిగా దేశానికి సేవలు అందించిన మహనీయులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినంను గురుపూజోత్సవము గా జరుపుకోవడానికి ఆనాడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ శిష్యులు మరియు ఆయన సన్నిహితులు స్నేహితులు తన పుట్టినరోజు వేడుకలు తాము చేస్తామని అడుగగా దానికి ఆయన ఉపాద్యాయ దినోత్సవం గా నిర్వహిచాలని సూచించారు. ఆయన సూచనలను అనుసరించి 1962 సెప్టెంబర్ నెల 05 వ తేదీన నాటినుండి గురుపూజోత్సవము గా జరుపుకోవడానికి ప్రధాన కారణం అని ఆమె అన్నారు. ఈ సందర్భంగా మనకు విద్యా బుద్ధులు నేర్పిన ఉపాద్యాయులను గురువును ప్రత్యేకంగా ఈరోజు జ్ఞాపకం చేసుకోవడం స్మరించుకుని వారిని తలచుకోవడం, గౌరవించడం, ప్రత్యేకంగా ఈరోజు వారిని సత్కరించటం మనందరికీ క్షేమకరమని, అలాగే ప్రతి విద్యార్థి సంస్కారాలు విలువలతో కూడిన విద్యను అభ్యసించడం అందరి కర్తవ్యం అని, ఉపాద్యాయులను గురువుల పట్ల కృతజ్ఞత భావం కలిగివుండడం మనందరికీ శ్రేయస్కరం అని ఆమె అన్నారు. ఈ సందర్భంగా ఆమె పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి పవార్ మరియు సహచర ఉపాధ్యాయులకు పూలమాలలు వేసి శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. అనంతరం పాఠశాలప్రధానోపాధ్యాయురాలు, సహచర ఉపాద్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాద్యాయులు రామ్ గోపాల్ నాయక్ రాములు హీరాలాల్ రాథోడ్ రామచంద్రనాయక్ ఇంతియాజ్ ఉమరా?న్ ఉమాదేవి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# AITUC ఆధ్వర్యంలో విజయవంతంగా కొమరయ్య 28వ వర్ధంతి



**-నివాళులు అర్పించి పతాకం ఆవిష్కరించిన కొత్తగూడెం ఎమ్మెల్యే కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 5( మన వార్త ప్రతినిధి)**

విజయవంతంగా కొమరయ్య 28వ వర్ధంతి . ఈ కార్యక్రమంలో సింగరేణి కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులు, మరియు రిటైర్డ్ కార్మికులు ఆధిక సంఖ్యలో పాల్గొనగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు కామ్రేడ్ వాసిరెడ్డి సీతారామయ్య గారు, కామ్రేడ్ కే రాజకుమార్ నాయకులు దమ్మాలపాటి శేషయ్య , వంగా వెంకట్ , వీరస్వామి గారగట్టయ్య, కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ తరపున యర్రగాని కృష్ణయ్య, కిష్టాఫర్ నాయకులు ఎం చంద్రశేఖర్, సిహెచ్ శ్రీను, జి శ్రీను, మోహన్, నీలకంఠంసర్వర్, కే నరసింహ, శంకర్, సుభద్ర, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న గుడిమిల్ల బలరాం



**జమ్మికుంట, సెప్టెంబర్ 05( మన వార్త ప్రతినిధి):**

1998 సంవత్సరంలో డిఎస్సీ ద్వారా SGT గాఎంపికయి మొదటి నియమాకం మహదేవపూర్ మండలంలోని రాపెల్లికోట ప్రాథమిక పాఠశాలలో నియామకమై , అక్కడ నుండి వీణవంక, కమలాపూర్ మండలాలో పని చేసి ప్రస్తుతం కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని కోరపల్లి ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న గుడిమిల్ల బలరాంకు నేడు సెప్టెంబరు 5 సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా కరీంనగర్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైనందుకు కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో ఈరోజు జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ శ్రీమతి ఫమేలసత్పతి మరియు డిఇఓ సి. హెచ్. జనార్దన్ రావు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార ప్రశంసా పత్రం మరియు మెమోంటో ఇస్తూ శాలువాతో ఘనంగా సత్కరించారు.

# అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తులు సేకరణ..



**జమ్మికుంట, సెప్టెంబర్ 05( మన వార్త ప్రతినిధి):**

అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల 2024-25 సంవత్సరానికి గాను తెలుగు, బాటని, క్రాప్ ప్రొడక్షన్, డైరీ సైన్స్ సబ్జెక్టులు బోధించుటకు అతిథి అధ్యాపకుల (గెస్ట్ ఫ్యాకల్టీ) నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ బి. రమేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పీజీలో సంబంధిత సబ్జెక్టులలో ఓసి, బిసి అభ్యర్థులు 55 శాతం, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 50 శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలని తెలిపారు. పీహెచ్ డి, నెట్, సెట్ అర్హతలు కలిగిన వారికి ప్రాధాన్యం ఉంటుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు బయోడేటా విద్యా అర్హతలతో ఈ నెల 9వ తేదీ సాయంత్రం 4 గంట వరకు కళాశాల కర్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని పేర్కొన్నారు.

# చిన్నవార్వాల్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం



**గండీడ్, సెప్టెంబర్ 05 (మన వార్త ప్రతినిధి ).** సర్వేపల్లి రాధాకృష్ణన్ 1888 సెప్టెంబర్ 5వ తారీఖున తమిళనాడు రాష్ట్రంలోని తిరుత్తని లో సర్వేపల్లి వీరస్వామి సీతమ్మ దంపతులకు జన్మించాడు అతను తన ముగ్గురు తోబుట్టువులలో రెండోవాడు అతని కుటుంబం ఆంధ్రప్రదేశ్ లోని నెల్లూరు జిల్లా సర్వేపల్లి గ్రామం చెందినది అతని బాల్య జీవితం తిరుత్తని తిరుపతిలో గడిపారు అతని తండ్రి స్థానిక జమిందార్ సేవలో సబర్డినేట్ రెవెన్యూ అధికారి అతని ప్రాథమిక విద్యా తిరుత్తని లోని కెవి హైస్కూల్లో సాగింది 1896లో ఆయన తిరుపతిలోని హనుమాన్ బరువు ఎవాంజెలికల్ లూథరన్ మిషన్ పాఠశాల తర్వాత బాలాజీ పేట లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు మారాడు బాల్యం నుండి అసాధారణమైన తెలివితేటలు కలవాడు మద్రాస్ విశ్వవిద్యాయంలో 1907లో పట్టభద్రుడయ్యాడు రాధాకృష్ణన్ తాను విద్యాభ్యాసంలో ఎంచుకునే విషయాల కంటే యాదృచ్ఛికంగా తత్వశాస్త్రాన్ని అభ్యసించాడు 1954లో భారత దేశంలో అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్న మరియు 1963 లో బ్రిటిష్ రాయల్ ఆర్డర్ ఆఫ్ మెరిట్ గౌరవ సభ్యత్వం పొందారు ఇతను భారతదేశ రాష్ట్రపతిగా కూడా పనిచేయడం జరిగింది ఉపాధ్యాయుల అంకితభావాన్ని కృషిని కూడా ఈరోజు గౌరవిస్తుంది విద్యార్థులు తమ కృతజ్ఞతలు వ్యక్తం చేసే అవకాశం ఈరోజు వారికి దక్కుతుంది ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణంలో ఉండేలా చూసేందుకు కూడా ఈ ప్రత్యేక దినోత్సవం ఉపయోగపడుతుంది. జీవితాల గురించి విద్యార్థులు తెలుసుకోవాలి.

## కాళోజీ కళాక్షేత్రం నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలి

**–హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



**హనుమకొండ సెప్టెంబర్ 5(మనవార్తప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్):** నిర్మాణంలో ఉన్న కాళోజీ కళాక్షేత్రం పనులలో ఏవైనా అదనపు పనులు ఉంటే వాటిని వేగవంతంగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆదేశించారు. గురువారం హనుమకొండ బాలసముద్రంలోని కాళోజీ కళాక్షేత్రం నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఇప్పటివరకు పూర్తయిన పనులను కలెక్టర్ తనిఖీ చేశారు. కళాక్షేత్రంలో నిర్మాణ పనులకు సంబంధించి పూర్తి చేయడంపై ఆయా శాఖల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ కాళోజీ కళాక్షేత్రం నిర్మాణ పనులు పూర్తిచేసుకుని ప్రారంభోత్సవానికి అంతా సిద్ధంగా ఉంచాలని ఆయా శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, ఇతర శాఖల అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## యునాని ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రములో ఉచిత వృద్ధప్యా వైద్య శిబిరం



**గంభీరావుపేట, సెప్టెంబర్ 5(మన వార్త ప్రతినిధి)**యునాని ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రములో ఉచిత వృద్దప్యా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పేషెంట్లకు వైద్యులు పరీక్షలు నిర్వహించి, మోకాళ్లు, మెడ తదితర నొప్పులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోన్నారు. ఈ మందుల వాడకం వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని డాక్టర్ సౌమిని తెలిపారు. ఈ కార్యక్రమంలో యునాని కేంద్రం ఆధ్వర్యంలోని వృద్ధాప్య వైద్య శిబిరం కండక్ట్ చేయడం జరిగినది. సౌమిని (మెడికల్ ఆఫీసర్), నీరటి తిరుపతి (జిల్లా ప్రోగ్రాం మేనేజర్ ), శ్రీనివాస్ (ఫార్మసిస్ట్ ), సరోజ (యస్.ఎన్.ఓ), యోనిస్ (పి.టి యస్), **PHN,ANMS,ASHAS** మరియు అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## నారాయణ హై స్కూల్ వరంగల్ ఒలంపియాడ్ బ్రాంచ్ లో ఘనంగా వేడుకలు




**హనుమకొండ సెప్టెంబర్ 5(వంనవార్త ప్రతినిధి, కోడెపాక(శ్రీకాంత్):** నారాయణ హై స్కూల్ వరంగల్ ఒలంపియాడ్ బ్రాంచ్ నక్కలగుట్ట నందు పాఠశాల ప్రిన్సిపాల్ వంగల అలేఖ్య ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు జరిగాయి . ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డిజీ ఎం రిజ్వానా మాట్లాడుతూ గొప్ప విద్యావేత్త, భారత తొలి ఉప రాష్ట్రపతి డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి స్ఫూర్తితో విద్యారంగంలో తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు అహర్నిశలు శ్రమిస్తున్న గురువులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీజీఎం రిజ్వానా, ప్రిన్సిపల్ వంగల అలేఖ్య, కోఆర్డినేటర్స్ సాయి కృష్ణ, హారిక, శిరీష, అకాడమీ డీన్ రాజశేఖర్, వైస్ ప్రిన్సిపల్స్ షాహిని, కరుణశ్రీ, ఏవో నాగరాజు, పిఈటి చిర్ర సుమన్ గౌడ్ తదితర ఉపాధ్యాయుల బృందం పాల్గొనడం జరిగిందని తెలిపినారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**శంకరపట్నం, సెప్టెంబర్ 05(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
శంకరపట్నం మండలంలోని పలు గ్రామాల పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేశారు. విద్యార్థులు ఉపాధ్యాయ పాత్ర పోషించారు. మొలంగూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు కంకణాల నీరజను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు నీరజ మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారందరూ ఉత్తమ పౌరులుగా తయారయ్యేలా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని ఆర్టీసీలో ఉపాధ్యాయులకు సన్మానం....




**వేములవాడ సెప్టెంబర్ 05 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని వీసీ అండ్ ఎండి ఆదేశానుసారంగా వేములవాడ డిపో మేనేజర్ బోనాల శ్రీనివాస్ అధ్యక్షతన ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరిపించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రతిరోజు ఆర్టీసీలో ప్రయాణించి ఆర్టీసీని ఆదరిస్తున్న ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం జరిగింది. బీసీ వెల్ఫేర్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్యామల మేడం గౌట్ జూనియర్ కాలేజ్, కొడిమ్యాల లెక్చరర్ బాలకృష్ణ రెడ్డి డిగ్రీ కాలేజ్ లెక్చరర్స్ రాజ్ కిరణ్ రెడ్డి ప్రతాప్ మరియు మైనారిటీ కాలేజ్ లెక్చరర్ సురేష్ లను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరిండెంట్ సత్యం పి.ఆర్.ఓ కె.ఎస్ యాదవ్ ఆర్ ఎల్ రాజం శ్రీనివాస్ కోటేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## విశ్వశాంతి లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు...



**–అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానాన్ని, క్రమశిక్షణను పెంచే వారే ఉపాధ్యాయులు...**
**–అన్నదానం ఆకలి తీర్చితే అక్షర జ్ఞానం అజ్ఞానాన్ని తొలగిస్తుంది...**
**సత్తుపల్లి, సెప్టెంబర్5(మనవార్త ప్రతినిధి )**
మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని గురువారం విశ్రాంతి విద్యాలయంలో వేడుకలు నిర్వహించారు. ఉపాధ్యాయులను సత్కరించారు. ఉపాధ్యాయులు, చదువు ప్రాధాన్యత గురించి విద్యార్థులకు వివరించారు. విశ్వశాంతి ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ గురువు శ్రద్ధగా పాఠాలు చెబితే సరిపోదు శిష్యుడు కూడా శ్రద్ధగా వినాలి అని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులలో అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానాన్ని నింపాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు.

## ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేది గురువులే



**హసన్ పర్తి సెప్టెంబర్ 5(మనవార్తప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్):** విద్యార్థులకు విద్యను అందించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేది గురువులే అని హసన్ పర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి అన్నారు. భారతదేశ మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని గురువారం హసన్ పర్తి మండలం నాగారం గ్రామంలోని జడ్పీఎస్ఎస్, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలలో జరిగిన ఉపాధ్యాయదినోత్సవ వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ నోబెల్ బహుమతికి 27 సార్లు నామినేట్ అయిన మహనీయుడు సర్వేపల్లి రాధాకృష్ణ అని కొనియాడారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వాసంతి, సమ్మయ్య, శైలజ, ఉపాధ్యాయులు కోటయ్య, హేమలత, సాంబమూర్తి, సరిత లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో హసన్ పర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగేళ్లపల్లి తిరుపతి, కాంగ్రెస్ నాయకులు నక్క రవి, బండారి మొగిలి, బండ చంటి రెడ్డి, చందరాజు సంతోష్, మాదం దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి బ్యాంక్ ప్రమాద బీమా చెక్కును పంపిణీ..

**– భీమ పేద కుటుంబాలకు భరోసా.**
**– కమిషనర్ మహమ్మద్ అయాజ్.**



**జమ్మికుంట, సెప్టెంబర్ 05( మన వార్త ప్రతినిధి):**
గాయత్రి కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు, జమ్మికుంట శాఖ వారు ప్రమాద బీమా చెక్కును పంపిణీ చేశారు. గాయత్రి బ్యాంకు యొక్క ఖాతాదారు మంద ప్రణయ్ యొక్క కుటుంబ సభ్యులకు లక్ష రూపాయల చెక్కులను పంపిణీ చేశారు, మంద ప్రణయ్ ఒక ప్రమాదంలో మృతి చెందగా, మృతుడికి ది గాయత్రి కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు యందు గల గాయత్రి నిర్భయ సేవింగ్ ఖాతాపై గల ప్రమాదబీమా సౌకర్యం ద్వారా మృతుని తండ్రి మంద సంపత్ కు లక్ష రూపాయల చెక్కును మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయజ్ మరియు బ్రాంచి మేనేజర్ ఒద్దుల మహేంధర్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయజ్ మాట్లాడుతూ ఖాతాదారులకు కనీస డిపాజిట్ తోనే భీమా సౌకర్యం కల్పిస్తూ పేద మరియు మధ్యతరగతి వినియోగదారులకు ప్రమాద భీమా కల్పిస్తూ వారికి అండగా ఉంటుందని హర్షం వ్యక్తం చేశారు. గాయత్రి బ్యాంకు వినియోగదారుల ఆర్థిక ప్రగతికి సహకారం అందిస్తుందని అభినందించారు. 24 గంటలు %యువీ% లలో నగదు అందుబాటులో ఉంచడం ద్వారా జమ్మికుంట మరియు పరిసర ప్రాంత ప్రజల నగదు అవసరాలను తీరుస్తుందని అన్నారు. అనంతరం బ్రాంచ్ మేనేజర్ ఒద్దుల మహేంధర్ మాట్లాడుతూ వినియోగదారులకు సేవల ద్వారా వినియోగదారులకు చెల్లింపులు చేయడం జరుగుతుందని తెలిపారు. తక్కువ వడ్డీకే బంగారు ఆభరణాలపై గ్రాముకు అత్యధికంగా రూ : 4,300 తో ప్రజలకు ఋణాలను అందిస్తున్నామని, అలాగే రైతులకు వ్యవసాయ రుణాలను కూడా అందిస్తున్నారని తెలిపారు. జమ్మికుంట పరిసర గ్రామాలలో 16 బ్యాంకింగ్ కరెస్పాండెంట్లను నియమించారని, తద్వారా పెన్షనర్లు మరియు ఇతర ఖాతాదారులు ఇట్టి బ్యాంకింగ్ కరెస్పాండెంట్ల వద్ద బ్యాంకు లావాదేవీలను నిర్వహించుకోవచ్చని సూచించారు. సేవింగ్ ఖాతాలు ప్రారంభించుటకు కావలసిన ఫోటో మరియు జిరాక్స్ బ్యాంకు యందే ఉచితంగా అందిస్తున్నామని, వ్యాపారస్తులకు వ్యాపార వృద్ధికై ఋణాలను అందిస్తున్నామని వినియోగదారులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## టీజేఎస్ జిల్లా అధ్యక్షుని బరిలో మోరే గణేష్



**శంకరపట్నం, సెప్టెంబర్ 05(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
తెలంగాణ జన సమితి పార్టీ ఆవిర్భావం నుండి ప్రొఫెసర్ కోదండరాం బాటలో నడిచి విద్యార్థి యువజన విభాగంలో జిల్లా రాష్ట్ర స్థాయి పదవుల్లో అనేక సమస్యల పట్ల ఎన్నో ఉద్యమాలు చేసి కరీంనగర్ జిల్లాలో మంచి పట్టు సాధించిన మోరే గణేష్ కు తెలంగాణ జన సమితి కరీంనగర్ జిల్లా అధ్యక్షులుగా బాధ్యతలు అప్పగించే ఆలోచనలో ఉన్నారని సమాచారం.. ఇటీవల ప్రొఫెసర్ కోదండరాం ఎమ్మెల్సీగా బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో రాష్ట్రంలో పార్టీని మరింత బలోపేతం చేయాలన్న ఆలోచనలో ఆ పార్టీ ఉంది. కార్యకర్తల్లో ఉత్సాహంనింపి నూతన కమిటీలను వేసి ప్రజల్లోకి చేరువయ్యేలా పార్టీని ముందుకు తీసుకుపోవడానికి ప్రయత్నాలు జరుగుతున్నయి. ఇందులో భాగంగా మోరే గణేష్ కు కరీంనగర్ జిల్లా బాధ్యతలు ఇస్తే బావుంటుందన్న ఆలోచనలో పార్టీ ఆలోచిస్తున్నట్టు చెప్పుకుంటున్నారు.

## వేములవాడ టౌన్ సీఐ వీరప్రసాద్ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు..



**వేములవాడ సెప్టెంబర్ 05 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**వేములవాడ పట్టణంలోని కోరుట్ల బస్టాండ్ లో సీఐ వీరప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనాలను ఆపి వారికి బ్రీత్ ఎన్లైజర్ తో తనిఖీలు చేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపినా, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోయినా, అనుమతి పత్రాలు లైసెన్స్ లేకపోయినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ఎస్సైలు రమేష్, అంజయ్య, ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు..